# చైత్రంలో చిగురు

## వేదప్రభాస్



కళ్లు తెరిచేను...

ఇరుగ్గా, చీకటిగా వున్న గుహలోంచి బయటకొచ్చి వెలుతురు వెల్లువలో మునకలు వేస్తున్నట్లుంది... పక్కలకి చూసేను...

చుట్టూ తెల్లని పాలరాతి గోడలు. పైకప్ప తెల్లటి చాందినీలా... తెల్లటి బెడ్ మీద పడుకుని వున్నాను. నా కుడి పాదం, ఎడమ మోకాలూ పూర్తి బేండేజీలో వున్నాయి. ఎడమ భుజం దగ్గరో పెద్ద బేండేజీ... సగం మమ్మి షైడ్ బాడీలా ఉన్నాను... కుడి చెయ్యి మాత్రం డామేజీ అయినట్టు లేదు. కదిలించేను... కదిలింది.

చెయ్యెత్తి మొహం తడుముకున్నాను. సినిమాల్లో అయ్యే యాక్సిడెంట్లలాగానే మొహం మీద గాయాలేమీ అయినట్టు లేదు. కుడి బుగ్గ మీద మాత్రం ప్లాస్టరోటి బిగించి వుంది. ఫర్వాలేదు. ఒంట్లో మాత్రం నీరసం విపరీతంగా వుంది. బాగా ఆకలవుతోంది...

నా బెడ్‌కి కుడి వైపు పదడుగుల దూరంలో ఇంచుమించు గదంత పొడవూ వున్న గ్లాస్ విండో వుంది.. దాన్లోంచి కాస్త దూరంలో ఒక కొబ్బరి చెట్టు కనిపిస్తోంది.. తెల్లటి సూర్యకిరణాల కాంతిలో, కొబ్బరాకులు ఆకుపచ్చగా మెరిసిపోతున్నాయి. నా బెడ్‌కి పక్కనే అందమైన చిన్న డబుల్ ఛెస్ట్ టేబుల్ వుంది. దాని మీద తెల్లని డిజిటల్ ఫోను తపస్సు చేస్తున్న దాన్లా వుంది.

పూర్తి ఎయిర్ కండిషన్డు గదిని చూసి నేనో ఫైవ్‌స్టార్ హోటల్లాంటి హాస్పిటల్లో వున్నానని పించింది. పాల సముద్రంలో, పాండురంగ విఠలుడిలా పవళించి వున్నాను... నాలో ఆలోచనలు మొదలయ్యాయి...

చప్పుడు చెయ్యకుండా తలుపు తెరుచుకుంది...

చేతిలో ట్రేతో ఓ నర్స్ లోపలకు వస్తోంది..

నా ఆలోచనలకు అంతరాయం కలగడం ఇష్టంలేక కళ్లు మూసుకున్నాను... ఆమె నా మీదకు వంగి చూస్తున్నట్టనిపించి ఇబ్బందిగా తోచి కళ్లు విప్పేను.

ఆమె ముక్కున వున్న తెల్లరాయి ముక్కుపుడక, ఆమె తల నా వైపు తిప్పేసరికి తళుక్కుమని మెరిసింది. పెద్దవిగా వున్న ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసేను. నల్లటి ఆమె కంటిపాపల్తో, నా చూపులు కలిసేయి.

వాటిలో వున్న భావం ఆందోళనో, ఆనందమో నేను పోల్చుకోలేకపోయాను.

పక్కకు తిరిగి, మెడిసన్స్ ఛెస్ట్ మీదున్న ట్రేలోంచి, ఓ అరవిచ్చిన గులాబీని, రెండే రెండు లేత ఆకుపచ్చటి ఆకుల్తో వున్నదాన్ని నా పక్కనే బెడ్ మీద వుంచుతూ,

"కంగ్రాట్యులేషన్స్ మిస్టర్ నందరాజ్...! యు ఆర్ రియల్లీ ఎ లక్కీ వన్...! హౌడు యూ ఫీల్...? అండ్ వాట్ కెన్ ఐడూ ఫర్ యూ...?" అని ఆంగ్లో ఇండియన్ ఏక్సెంట్‌లో అడిగింది.

నాకు నవ్వొచ్చింది.

వందలకొద్దీ ఇంటర్వ్యూలు ఇలాగే మొదలయ్యేవి... నా సినిమాల శత దినోత్సవాల్లో పాల్గొన్నప్పుడూ, విదేశాల్లో షూటింగులు ముగించుకువచ్చేకా ...! ఇది పై లోకాల దాకా వెళ్లి తిరిగొచ్చేక జరుగుతున్న మొదటి ఇంటర్వ్యూ... అనుకున్నాను.

వెంటనే జవాబిచ్చేను... నా స్వరం బలహీనంగా ధ్వనించింది.

"ఫైన్ సిస్టర్... ఇఫ్ యూ రియల్లీ వాంట్ టు డూ ఎనీథింగ్... ప్లీజ్ బ్రింగ్ మీ ఎ మిర్రర్ ఫస్ట్..."

ఆమె ఒక్క క్షణం తెల్లబోయి అంతలోనే ఫక్కుమంటూ నవ్వేసింది. "యువార్ ఎ

స్టార్ట్ వన్...! షెర్లీ ఐ విల్ గివ్ యూ వన్... లెట్ ది డాక్టర్ మేక్ ఎ విజిట్ ఫస్ట్... డు యూ వాంట్ టు హేవ్ ఎనీథింగ్ టు డ్రింక్...?"

"షర్లీ... కాఫీ ప్రిఫరబుల్లీ..."

అంతకు ముందైతే ఏమోగానీ, ఇప్పుడు మాత్రం నాకు, యవ్వనప్రాయంలో వున్న ఆనర్స్‌కాక, అమ్మలాంటి వేరే నర్స్ ఎవ రైనా, నన్ను దగ్గరకు తీసుకుని కాఫీ తాగిస్తే బాగుండుననిపించింది.

అమ్మ... అమ్మ... జ్ఞాపకం వొచ్చింది... కోపం వచ్చినపుడు పట్టుదలగా రెండు పెదాలూ బిగించి ఏం మాట్లాడకుండా, కనుబొమలు కాస్తంత దగ్గరకు చేర్చి కళ్ళద్దా ల్లోంచి ఆవిడ తీవ్రంగా చూసే చూపు, మనో నేత్రం ముందు కదులాడింది. ఏం కాకూ డదు.. నా తల్లి జీవించే వుండాలి... నేనావిడ వళ్ళో తల పెట్టుకు పడుకోవాలి... నాలో ఆర్తి ఆకాశమంత ఎత్తుగా పెరిగిపోయింది...

"హేవ్ రెస్ట్ మిస్టర్ వందరాజ్...! ది డాక్టర్ విల్ సీయూ షార్ట్‌లీ..." అని నన్ను దిండు మీద జాగ్రత్తగా పడుకోబెట్టి, ఆమె నెమ్మదిగా గదిలోంచి వెళ్ళిపోయింది.

జాగ్రుతమైన నా మనసులో జరిగిన సంగ తులొకటి తర్వాత మరొకటిగా గుర్తుకొస్తు న్నాయి...


డార్జిలింగ్ పర్వతశ్రేణుల్లో "విధ్వంసం" షూటింగ్ ముగిసిపోయేక గెస్ట్‌హౌస్‌కి వచ్చాను. ఎయిర్‌పోర్ట్‌కి ప్రయాణమవుతుండగా టెలిగ్రాం మెసేజి వచ్చింది.

"మదర్ సీరియస్... వాంట్స్ టు సీ యూ... స్టార్ట్ ఇమ్మీడియట్లీ"

— హరి

తమ్ముడిచ్చేదది... నేను చదువయ్యేక, ఇంటి సంగతులు పట్టించుకోకుండా, ఉద్యోగ ప్రయత్నాలేమీ లేకుండా, నాటకాల్లో పడి తిరు గుతుంటే, తన చదువాపేసి అమ్మకు కుడి భుజంగా నిలిచి వ్యవసాయం చూసుకుంటున్న తమ్ముడు హరి ఇచ్చాడు ఆ టెలిగ్రాం...

నా మార్గంలో దూసుకుపోవాలని నేను అనుకున్నప్పుడల్లా, వారించాలని ప్రయత్నిం చినందుకూ, సినీరంగంలో, స్వయంకృషితో




నేనో స్థానం సంపాదించుకున్నపుడు కూడా, ఆవిడ చలించకుండా, వుండిపోయినందుకూ నాలో హిమవన్నగంలా పెరిగిపోయిన పట్టు దల మంచుకరిగినట్టుగా కరిగిపోయింది.

డ్రైవర్ని వెనక్కిపొమ్మని కారు స్టీరింగు చేతి లోకి తీసుకున్నాను.

అమ్మగురించి మనసునిండా ఆలోచన్లు... నా చిన్నతనం నుండీ వయసుతోపాటుగా మారిపోతున్న ఆమె రూపం... ఆఖరు సారి నాలుగేళ్ళ కిందట వెళ్ళి నా దగ్గరకొచ్చి వుండిపొమ్మంటే, ... దళసరి కళ్ళద్దాల్లోంచి మృదువుగా చూస్తూనే,

"రాజా...! నువ్వు ఎన్నుకున్న మార్గంలో నువ్వు దూరంగా వెళ్ళిపోతున్నావు... నేనీ నేలనీ, ఈ జీవితాన్నీ ఇష్టపడతాను... ఈ జీవితం మనిషిని ప్రేమించడం నేర్పుతుంది...

అన్న నా విశ్వాసం మారలేదు... మారదు... నీ రంగుల జీవితం... డబ్బునీ, కీర్తినీ ప్రేమించడం మాత్రమే నేర్పుతుంది... నీ కది తెలీదు... నేను రాలేన్రా రాజా...! నీ కన్నా... నిన్ను కన్న తల్లికి పట్టుదల ఎక్కువే... నువ్వు వెళ్లు..." అంది.

ఆ తర్వాత నేనూ వెళ్లలేదు. తమ్ముడు ఉత్తరాలు వ్రాసినా, బావ వచ్చి చెప్పినా... తను వెళ్ళలేదు. అమ్మే దిగి రావాలి... ఎందుకు రాదు...? అనే మూర్ఖపు పట్టుదలతో ఈ నాలుగేళ్ళూ వుండిపోగలిగాడు.

ఊపిరి సలపని కాల్షీట్ల వల్ల కూడా తీరిక చిక్కలేదు... ఎన్ని విజయాలు...? ఎన్నెన్ని స్వర్ణమయ సోపానాలధిరోహించాడు...?

టెలిగ్రాం ఎడమచేతిలో నలిగిపోతోంది.

అమ్మ కష్టం జ్ఞాపకం వచ్చింది.. నాన్న అర్ధాంతరంగా చనిపోతే, వున్న కొద్దిపాటి భూవ సతినీ, దగ్గర వాళ్ళే కాకుండా చెయ్యాలని చూస్తే, చిన్న వాళ్ళైన పిల్లలెక్కడ అన్యాయ మైపోతారోనన్న భయంతో రెక్కల చాటున పిల్లల్ని దాచుకుని దెబ్బలాడే కోడిపెట్టలా... ఎందరితో తలపడిందో... తమ సుఖం కోసం, చదువుల కోసం, ఎన్నెన్ని త్యాగాలు చేసిందో... తనకు బాగానే తెలుసు.

అమ్మ పీట మీద కూర్చుని కవ్వం తాళ్ళతో కుండలో పెరుగు చిలుకుతుంటే, ఆవిడ వెన్ను మీద వాలి కుడి కణత మీద వుండే కాలిన మచ్చని వేలితో రాస్తూ తనడిగేవాడు.

"అమ్మా...! నీకీ మచ్చ ఎలా వచ్చిందే...?"

"నువ్వు పుట్టినపుడు వాతం కమ్మితే... తాత కాలుస్తున్న చుట్ట అంటించేద్రా...! ఆ మచ్చే అది..."

"నీ కప్పుడు నొప్పి పుట్టలేదూ...?"

"ఉహూ... పక్కన నువ్వు చందమామలా మెరిసిపోతుంటే, నాకే నొప్పీ తెలీలేదురా... కన్నా!" అనేది అమ్మ.

## మీకు తెలుసా?

* ప్రపంచంలో బంగారు గను లకు ప్రసిద్ధిగాంచిన జోన్స్‌బర్గ్ దక్షి ణాఫ్రికాలో వుంది.

* ప్రస్తుతం ప్రపంచం మొత్తం మీద 114 దేశాల్లో ప్రజాస్వామ్య విధానం అమల్లో వుంది.

— భోశ్రీ.